www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 18 ఫిబ్రవరి 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



2

# దోపిడీ దొంగల అరెస్ట్

**నిందితుల నుంచి రూ. 24 లక్షల విలువజేసే**

**బంగారు, వెండీ ఆభరణాలు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన డీసీపీ దారావత్ జానకి**



*మహేశ్వరం, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)*

బంగారు నగల షాపులో పట్టపగలే చోరీ చేసిన కేసును పోలీసులు ఛేదించారు. దోపిడీకి పాల్పడిన ముగ్గురు నిందితులను 16 గంటల్లోనే గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ. 24 లక్షల విలువజేసే 330, 84 గ్రాముల బంగారు, వెండీ ఆభరణాలు, 3 ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సైదాబాద్లోని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను డీసీపీ దారావత్ జానకి వెల్లడించారు. ముంబైకి చెందిన నజీమ్ అజీజ్ కోటాడియా (36), ఉత్తర ప్రదేశ్కు చెందిన షౌకత్ రైనీ (19) రాపిడో రైడర్, వారిస్ (18) రాపిడో రైడర్లుగా పనిచేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడి.. ఈజీగా దబ్బులు సంపాదించాలనే దురాశతో వీరంతా కలిసి అక్బర్బాగ్ చౌరస్తాలోని కిస్వా జ్యూవెలర్స్ షాపులో బుధ వారం మధ్యాహ్నం దోపిడీకి పాల్పడ్డారు.

వివరాలు 2లో

## అంబేద్కర్ ఆలోచనలను

# ప్రజల్లోకి తీసుకెళ్దాం

**పీడిత వర్గాల హక్కులను కాపాడుదాం**

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి పీడిత వర్గాల ప్రజల హక్కులను కాపాడాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. శనివారం రోజు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో సమావేశమై ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు దళిత అనగారిన ప్రజలను ఓటు బ్యాంకుగా మార్చుకొని వారి అధికారం కొరకు మాత్రమే వాడుకుంటున్నారని ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలోకి రాగానే వారికి ఇచ్చిన హామీలను కానీ రాజ్యాంగపరంగా వారికి ఉన్న హక్కులను గాని కల్పించడంలో ఏ రాజకీయ పార్టీకి చిత్తశుద్ధి లేదని అన్నారు. దేశానికి స్వతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా నేటికి దళితులు అభివృద్ధికి నోచుకోకపోవడం పెద్ద ఉదాహరణ అన్నారు. ఈ వర్గాల ప్రజలు రాజకీయ చైతన్యంతో మిగతా2లో

## అల్యూమినియం ఫ్యాక్టరీ (ఆలిండ్) సమీపంలో

# అగ్నిప్రమాదం



**శేరిలింగంపల్లి నినాదం న్యూస్:** అల్యూమినియం (ఆలిండ్) ఫ్యాక్టరీలో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రతీరోజు ఇక్కడ ఏదో ఒక సినిమా షూటింగ్ జరుగుతూనే ఉంటుంది. తరచూ సినిమా షూటింగ్ ల కోసం ఏర్పాటు సెట్ లు ఏర్పాటు చేస్తూ ఉంటారు. సినిమా షూటింగ్ పూర్తి కాగానే వేస్ట్ మెటీరియల్ అంతా అక్కడే షూటింగ్ సెట్ల వెనకాల ఉన్న డంపింగ్ యార్డ్ లో పోగేస్తూ ఉంటారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం డంపింగ్ యార్డ్ లో ఒక్కసారిగా మంటలు మిగతా2లో




## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కాప్రా, ఫిబ్రవరి17(నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ 70వ పుట్టిన రోజు సందర్భంగా ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు శనివారం బిఆర్ఎస్ నాయకులు పూదూరి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ లోని గాంధీ బొమ్మ వద్ద కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేట్ చేసి, పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, పోగుల దయాకర్ రెడ్డి, మేకల హనుమంత్ రెడ్డి, ఆరటికాయల భాస్కర్ ముదిరాజ్, ఆకుల మహిందర్, మేకల మధుసూదన్ రెడ్డి, అన్య బాలకృష్ణ, యంజాల మధుసూదన్ రెడ్డి, చింతల నర్సింహ్మా రెడ్డి, జెట్ట కిషోర్, వర్కల భుజేందర్ గౌడ్, పంగ రాజేశ్వర్ రెడ్డి, కాయ హనుమంత్, గౌరిగె ఐలేష్, మస్కా సుధాకర్, కృష్ణమా చారి, బోరంపేట రవి ముదిరాజ్, బర్ల కృష్ణ కురుమ, మించ కృష్ణ గౌడ్, మేడిపల్లి నవీన్ చారి, ముదిగొండ జగన్, బుడిద జహంగీర్ గౌడ్, ముత్యంగారి శివ, గిర్మాజీ శ్రీనివాస్ చారీ, బుత్కూరి నవీన్ గౌడ్, చిలుగూరి శ్రీకాంత్, బండారం లక్ష్మణ్ గౌడ్, బజార్ హరి కృష్ణ గౌడ్, కుశంగుల సతీష్ ముదిరాజ్, సతీష్ చారి, మన్నె ఆంజనేయులు, అల్లా బాషా, బచ్చా నర్సింహ, నరేష్ గౌడ్, మస్తాన్, నరేందర్ చౌదరి, మార్కెట్ అనిల్, యుగేందర్ రెడ్డి, జెన్ని రాజు, కాయల చందు, మహిళా నాయకురాలు అన్‌రెడ్డి కల్పనా రెడ్డి, జీనత్ బీ, శ్యామల, లత, సుజాత, కావ్య, హీనా, రేషు, తదితరులు పాల్గొన్నారు.

## అల్యూమినియం ఫ్యాక్టరీ (ఆలిండ్) సమీపంలో అగ్ని ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి..)

చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగసి పడుతుండడంతో సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. దాదాపు రెండు గంటలకు పైగా మంటలు ఎగసిపడుతూనే ఉండడంతో చుట్టూ పక్కల దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ప్రమాద స్థలికి పక్కనే ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఉండడంతో అటు వైపు మంటలు వ్యాపించకుండా ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.







# దోపిడీ దొంగల అరెస్ట్

**మహేశ్వరం, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)** బంగారు నగల షాపులో పట్టపగలే చోరీ చేసిన కేసును పోలీసులు ఛేదించారు. దోపిడీకి పాల్పడిన ముగ్గురు నిందితులను 16 గంటల్లోనే గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ. 24 లక్షల విలువజేసే 330, 84 గ్రాముల బంగారు, వెండి ఆభరణాలు, 3 ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సైదాబాద్లోని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను డీసీపీ దారావత్ జానకి వెల్లడించారు. ముంబైకి చెందిన నజీమ్ అజీజ్ కోటాడియా (36), ఉత్తర ప్రదేశ్కు చెందిన షౌకత్ రైనీ (19) రాపిడో రైడర్, వారిస్ (18) రాపిడో రైడర్లుగా పనిచేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడి.. ఈజీగా డబ్బులు సంపాదించాలనే దురాశతో వీరంతా కలిసి అక్బర్బాగ్ చౌరస్తాలోని కిస్వా జ్యువెలర్స్ షాపులో బుధ వారం మధ్యాహ్నం దోపిడీకి పాల్పడ్డారు.

**అసలేం జరిగింది..**

నజీమ్ అజీజ్ కోటాడియా రాపిడో డ్రాప్ చేయడానికి కిస్వా జ్యూవెలరీ షాపు వద్దకు వచ్చాడు. అప్పుడు షాపులో ఒకే వ్యక్తి ఉండ టాన్ని గమనించారు. ఎలాగైనా దోపిడీ చేయాలనే తన ఆలోచనలను షౌకత్ రైనీ, వారిసు చెప్పటంతో వారు ఆసక్తి చూపిం చారు. ముగ్గురు షాపు వద్దకు వచ్చి పరిస్థితిని పరిశీలించారు. ఈ దుకాణంలో చోరీకి ప్లాన్ చేసి.. రెక్కీ కూడా నిర్వహించి, అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. ఆ అవకాశం బుధవారం



వచ్చింది. షాపులో యజమాని కుమారుడు షాజీ ఉర్ రెహ్మాన్ ఒక్కడే ఉండటాన్ని నేరగాళ్లు గమనించారు. పథకం నిందితుల నుంచి స్వాధీన పర్చుకున్న బంగారు, వెండి ఆభరణాలను చూపిస్తున్న సౌత్ఈస్ట్ జోన్ డీసీపీ ధారావత్ జానకి తదితరులు ముఖాలకు మాస్కులు ధరించారు. నిందితుల్లో ఒకరు దుకాణంలోకి వెళ్లి నగలు కొనుగోలు చేస్తున్నట్టు నటిస్తుండగా.. నజీమ్ అజీజ్ కోటాడియా తన వద్ద ఉన్న కత్తితో దుకాణంలో షాజీ ఉర్ రెహ్మాన్ పై దాడిచేసి నగ లతో ఉడాయించారు. గాయపడ్డ షాజీ ఉర్ రెహ్మాన్ దోపిడీ ఘటనపై తన తండ్రికి, పోలీసులకు సమాచారమిచ్చి, ఫిర్యాదు చేశారు. దోపిడీ తర్వాత నిందితులు తమ ద్విచక్రవాహనాలపై అబిడ్స్ లోని తాజ్ హోటల్కు చేరుకొని.. అక్కడే వాహనాలు పార్కింగ్ చేసి సికింద్రాబాద్ వైపు వెళ్లారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సాంకేతిక సహకారంతో క్లూస్ లభించాయి. దోపిడీకి పాల్పడ్డ ముగ్గురు నిందితుల కదలికలను సీసీ కెమెరాల పుటేజీ ద్వారా గుర్తించి, నిఘా పెట్టి అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 24 లక్షల విలువైన 330. 84 గ్రాముల బంగారం, 124.19 గ్రాముల వెండి ఆభరణాలు, 3 ద్విచక్ర వాహ నాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసు కున్నారు. నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, చాదరఘాట్ క్రైం పోలీసులను డీసీపీ అభినందించారు. నిందితులను రిమాండ్ కు తరలించినట్లు డీసీపీ పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ డీసీపీ అందె శ్రీనివాస్ రావు, సౌత్-ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ జి. మనో హర్, మలక్ పేట్ డివిజన్ ఏసీపీ శ్యామ్ సుందర్, సౌత్ ఈస్ట్ జోన్ టాస్కోర్స్ ఇన్ స్పెక్టర్ సైదాబాబు, చాదర్ ఘాట్ ఇన్స్పెక్టర్ ప్రకాశ్ రెడ్డి, డీఐ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్నప్పుడే సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వారికి న్యాయం జరుగుతుందని అన్నారు.దీనిలో భాగంగానే అంబేద్కర్ సంఘం బలోపేతం దిశగా అడుగులు వేస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు మరో మారు సిద్ధమైందని అన్నారు. ఫిబ్రవరి 25న మరో సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం మేకల చేరాలు తండారి ఎల్లయ్య దేగల సారయ్య గజ్జల రమేష్ తాళ్లపల్లి అశోక్ మాదుగుల అశోక్ బొల్లంపల్లి రాజు తాళ్లపల్లి ఐలయ్య అంబాల రాజ్ కుమార్ బొల్లి సుమన్ తాదూరి గడిపే చంటి తాదూరి చిరంజీవి పోగుల శ్రీకాంత్ చిట్యూరి అనిల్ అంబాల భాస్కర్ గోపాల్ బాబు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం...

- అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు

**కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలోని 6వ వార్డు పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన రూ.15 లక్షల నిధులు, మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని 1వ వార్డుకు మంజూరైన 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిలో ఉత్తమ్ దంపతులు చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కుశ్రీనివాసరెడ్డి,నియోజకవర్గ నాయకులు బుర్రా పుల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కంటూ వేణు,పంచాయతీ కార్యదర్శి మౌలానా,మండల కార్యదర్శి గద్దె రామారావు,మండల బిసి సెల్ కార్యదర్శి వీరబోయిన నాగరాజు,6వ వార్డు మాజీ సభ్యురాలు కొల్లు స్వప్న,గ్రామ పెద్దలు కొల్లు సుబ్బారావు గ్రామపంచాయితీ సిబ్బంది విజయ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ ప్రవీణ్ బయోపిక్ సినిమా కుటుంబ సమేతంగా చూడండి

- బి ఎస్ పి రాష్ట్ర మహిళ కన్వీనర్ ఆకినపల్లి శిరీష

**జమ్మికుంట, ఫిబ్రవరి17 ( నినాదం న్యూస్):** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఐపీఎస్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జీవిత చరిత్ర ఆధారంగా చిత్రీకరించిన చిత్రం ప్రవీణ్ ఐపీఎస్ ఇక ప్రజాసేవలో అనే బయోపిక్ సినిమా జమ్మికుంట పట్టణంలోని హరిహర థియేటర్ లో ఈరోజు ఉదయం 11 గంటలకి చిత్రం రిలీజ్ అవుతుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ ఆకినపెల్లి శిరీష ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ ఎస్పీ గా ఆర్ఎస్ ప్రవీణ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో అడవి బాట పట్టిన చీకటి సూర్యలను జనజీవన స్రవంతిలో ఎలా కలిపారు, అడిషనల్ డీజీపీగా గురుకులాల కార్యదర్శిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థుల జీవితాలని ఎలా ఉన్నత శిఖరాలు చేరే విధంగా ఇలా తయారు చేశారు అనే అంశాలతో పాటు గత కొంత కాలంగా అంత పెద్ద ఉద్యోగాన్ని వదిలి ప్రజల మధ్యలో వచ్చి ప్రజాసేవ చేయాలని ఆలోచన ఏ విధంగా వచ్చింది అనే ఇవన్నీ ప్రశ్నలకి సమాధానం ప్రవీణ్ ఐపిఎస్ ఇక ప్రజాసేవలో అనే సినిమా లో అన్ని అంశాలు ఉంటాయి అన్నారు.. జమ్మి కుంట పరిసర ప్రాంత ప్రజలు ప్రవీణ్ కుమార్ దగ్గర విద్య నభ్యసించిన విద్యార్థులు, తన అభిమానులు కుటుంబ సమేతంగా వచ్చి ఈ బయోపిక్ని చూడవలసిందిగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర మహిళ కన్వీనర్ ఆకినపల్లి శిరీష కోరారు..



# యువత సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్...

- కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి...
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి నరేష్ పటేల్...




**జమ్మికుంట ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** యువత సంక్షేమానికి పాటుపడతామని చెబుతూనే, యువజన సర్వీసులు, క్రీడలకు బడ్జెట్లో నిరాశ జనకంగా కేటాయింపులు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యోగాల నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు డి.నరేష్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున జమ్మికుంట మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నరేష్ పటేల్ మాట్లాడుతూ యువత సంక్షేమానికి గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి బడ్జెట్ లోనే యువజనుల సర్వీసు శాఖకు సరైన బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడం అన్యాయం అన్నారు.2021-22 బడ్జెట్ లో 188 కోట్లు,2022-23 బడ్జెట్లో 176 కోట్లు,2024-25 బడ్జెట్లో 173 కోట్ల 93లక్షలు మాత్రమే కేటాయింపులు ఉన్నవి. ఈ కొద్దిపాటి నిధులతో రాష్ట్రంలో యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్నారు.యువజన సంక్షేమాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందనీ ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే మాదిరిగా వ్యవహరించడం సరికాదన్నారు. ఎన్నికల ముందు పేర్కొన్న మాదిరిగా నిరుద్యోగ భృతి చెల్లింపు విషయంలో స్పష్టత ఇవ్వలేదని,అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జాబ్ క్యాలెండర్ ప్రకటన, 2 లక్షల ఉద్యోగాలపై నామమాత్ర ప్రస్తావననే తప్ప స్పష్టత లేదని, ఉద్యోగ నియామకాలపై అసెంబ్లీ సమావేశాల ముందు ప్రకటించిన మాదిరిగా సత్వరమే జాబ్ క్యాలెండర్ ప్రకటించి, గడువులోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. యువజనులు క్రీడలు శారీరక నైపుణ్యం కేంద్రాలు పెంచాలన్నారు. యువత నైపుణ్య శిక్షణ అభివృద్ధి కొరకు ప్రత్యేక యూనివర్సిటీ నిర్మిస్తామని చెప్పిన మాటలకు బడ్జెట్లో మాత్రం ప్రస్తావించలేదన్నారు. విద్యారంగానికి ఆశించిన మేరకు బడ్జెట్ కేటాయింపులు లేవని, పాఠశాల, ఉన్నత విద్య యూనివర్సిటీలు మరింత సంక్షోభంలో ఉన్నాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జమ్మికుంట మండల కన్వినింగ్ కమిటీ ఎన్నిక కన్వీనర్ గా ఎలుక సాయి, కో కన్వీనర్ గా ముద్దమల్ల చరణ్ ను ఎన్నుకున్నట్టు వారు తెలిపారు. విద్యార్థి యువజన సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని భవిష్యత్తులో పూర్తిస్థాయి మండల కమిటీ వేసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దమల్ల చరణ్, ఎలుక సాయి, పర్లపెల్లి జీవన్, సిద్ధు,స్వాగత్ బాలు, సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు...

**జగిత్యాల, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోనీ గాంధీ చౌరస్తా వద్ద శనివారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ రథసారథి బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చ%శీ%ద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడికౌశిక్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్, ఎస్ సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను ప్రణంగా పెట్టి పోరాటం చేసిన మహనీయులు కేసీఆర్ అని కొనియాడారు. ఆయన కలకాలం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి జమ్మికుంట కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్ గాజుల భాస్కర్ దయ్యాల శ్రీనివాస్ బిఆర్ఎస్



నాయకులు మనోహర్ రావు, కనపర్తి లింగారావు, దిలీప్. భోగం వెంకటేష్ గుల్లి రమేష్ ముద్రగడ నవీన్ వార్డు అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ వీరస్వామి రాజేష్ జమీర్ మధుసూదనారెడ్డి కోడం రాజు జెకె ఆవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**జగిత్యాల, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** బిఅర్ఎస్ పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉద్యమ నాయకులకు,తెలంగాణ రాష్ట్ర సాధకులు,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. కెసిఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. విద్య వైద్యం వ్యవసాయం ఇలా అనేక రంగాలలో దేశంలోనే అగ్ర భాగాన తెలంగాణ నిలిచిందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని,పట్టణాలు అభివృద్ధి సాదించాయని అన్నారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి పనులకు రు.85లక్షల నిధులు మంజూరు

- నిధుల మంజూరుపై నియోజకవర్గ ప్రజల హర్షం



**జగిత్యాల, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ గ్రామాల్లోని పలు ఆలయాల అభివృద్ధి పనుల నిర్మాణం కోసం ప్రజల విన్నపం మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రు.85 లక్షలు మంజూరు చేసినట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వెల్లడించారు.జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ ఆలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు జగిత్యాల కోదండ రామాలయం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రు.10 లక్షలు, కిచేన్ స్టోర్ రూం నిర్మాణం కోసం రు.10 లక్షలు, జగిత్యాల పట్టణంలోని ఎడ్ల అంగడి సమీపంలోని రామాలయం ప్రహరీ నిర్మాణానికి రు.10 లక్షలు, లక్ష్మీపూర్ లోని రామాలయం ప్రహరీ నిర్మాణం కోసం రు.5లక్షలు,కన్నపూర్ ఎల్లమ్మ దేవాలయం ప్రహరీ నిర్మాణానికి రు.5 లక్షలు, పొరండ్ల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం ప్రహరీ కోసం రు.5 లక్షలు, లింగం పేటలోని శివాలయం ప్రహరీ నిర్మాణానికి రు.5 లక్షలు,జగిత్యాల పట్టణంలోని గాయత్రి టెంపుల్ ప్రహరి కోసం రు.5 లక్షలు, దగ్గులమ్మ ఆలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రు.10లక్షలు, ఉప్పరి పేటలోని హనుమాన్ ఆలయం ప్రహరీకి రు.5లక్షలు, తాటిపల్లి లోని సురభి గోశాల ప్రహరీ నిర్మాణం కోసం రు.10 లక్షలు, బీర్ పూర్ మండలం కోల్వాయి లోని ఎల్లమ్మ ఆలయ ప్రహరీ కి రు.5లక్షలు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి మంజూరు చేసీనట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు.

## 2లక్షల స్కాలర్షిప్కు ఎంపిక కావడం ప్రశంసనీయం

**కరీంనగర్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్ )**



అల్ఫోర్స్ ఐఐటి అకాడమీ గత సంవత్సరం చదివిన కుమారి రామంచ సుమసిత అత్యుత్తమ ర్యాంకుతో ఎన్ఐటి వరంగల్ లో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ లో అడ్మిషన్ పొందడం జరిగినది. ప్రతి సంవత్సరం రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా ఇవ్వబడే స్కాలర్షిప్ ఇండియన్స్ బ్రైటేస్ట్ యూవర్ 2 లక్షల స్కాలర్షిప్కి ఎంపిక కావడం ప్రశంసనీయం, అభినందనీయమని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ గౌరవ నీయులైన డావి. నరేందర్ రెడ్డి ఒక ప్రకటలో తెప్పారు.

# మార్చి 15 నాటికి వృద్ధాశ్రమం నిర్మాణం పూర్తి చేయాలి

**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..**
**-సుల్తానాబాద్‌లో నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ లోని మార్కండేయ కాలనీలో ని ర్మిస్తున్న వృద్ధాశ్రమం మార్చి 15 నాటికి సిద్ధం చే యాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.ఈ మేరకు శనివారం సుల్తానాబాద్ మండ లంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖా న్ మార్కండేయ కాలనీలో నిర్మాణ పనులు జ రుగుతున్న వృద్ధాశ్రమ పనులను పరిశీలించా రు.మార్కండేయ కాలనీలో 70 లక్షల వ్యయం తో చేపట్టిన వృద్ధాశ్రమ నిర్మాణ పనుల పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధా శ్రమంలో టైల్స్ వేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వృద్ధులు తడికి జారి పడే అవకాశా లు ఉన్న నేపథ్యంలో జారే మార్బుల్,టైల్స్ వం టివి కాకుండా జారని రాళ్ళతో ఫ్లోరింగ్ పనులు చేయాలనీ కలెక్టర్ అధికారులకు సూచించారు. వృద్ధాశ్రమంలో పెం డింగ్ ఉన్న పనులు త్వరితగ తిన పూర్తి చేసి మార్చి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఒకే ప్రాంగణంలో వృ ద్ధాశ్రమం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్,ఇతర సం క్షేమ భవనాలు వచ్చే విధంగా ప్రణాళికలు త యారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూ చించారు.వృద్ధాశ్రమ ప్రాంగణంలో ప్రహరీ గోడ ఏర్పాటు చేసేందుకు 30 లక్షలు ఖర్చు వస్తుం దని అధికారులు వివరించగా, అవసరమైన ని ధులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుం టామని ప్రహరీ గోడ నిర్మించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సం క్షేమ అధికారి రౌఫ్ ఖాన్,డీఈ కే.దేవేందర్, సి .డి.పి.ఓ. కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువు పూడికతీత, అవినీతిపైచర్యలు తీసుకోవాలి!

**-బిజెపి అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)**

కొమరం భీమ్ ఆసిఫాబడ్ జిల్లా, రెబ్బెన మండలం ,గోలేటి గ్రామ పంచాయతీ పరిధిలోని మానపల్లి కుంట చెరువును ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనుల్లో భారీగా అవినీతి జరిగిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ శనివారం రోజున బిజెపి బృందమ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9,32,309 రూపాయల పనులు చేసినట్లు శిలపలకాలు వేసి నామ మాత్రంగా పనులు చేపట్టి లక్షల రూపాయల అవినీతి ,అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ చెరువుకు ఉన్న ఏకైక తూముకు, గేటు ఏర్పాటు చేయకపోవడంతో 200ఎకరాల ఆయకట్టుకు నీరందక ,పంటలు ఎండిపోతున్నాయి అన్నారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన పోటు సుమలత శ్రీధర్ రెడ్డి ఎన్నికలలో తనని గెలిపిస్తే, సింగరేణి సహకారంతో మానపల్లి కుంట చెరువును అభివృద్ధి చేసి రెండు పంటలకు నీరు వచ్చే విధంగా చేస్తానని ,మినీ ట్యాంక్ బాండ్ గా మారుస్తానని ,ఎన్నికలలో హామీలు ఇచ్చారు. గెలిచిన తర్వాత చెరువుల అభివృద్ధిని పట్టించుకోకుండా, రైతులను మోసం చేయడం జరిగిందన్నారు. కనీసం ఒక పంటకు కూడా నీరందక పంటలు ఎండిపోతున్నాయని, వచ్చినటువంటి నిధులను సక్రమంగా ఖర్చు చేయకుండా అవినీతి ,అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. అదేవిధంగా గోలేటి రిసర్వాయర్ 800 ఎకరాలకు నీరు అందించాల్సి ఉండగా రెండు తుములు, కాలువలు చెడిపోయి, రెండు సంవత్సరాలుగా సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి ,రైతుల నష్టపోతున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా చెరువులను మరమ్మత్తు చేసి రైతుల పొలాలకు సాగు నీరు అందించాలని కోరారు. అవినీతికి పాల్పడిన ప్రజాప్రతినిధులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణకుమారి, జిల్లా ఉపాధ్యక్షుడు గుల్బామ్ చక్రపాణి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
జాతర ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి అని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ పోలీసు అధికారు లకు ఆదేశించారు. ఈ మేరకు మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ను సందర్శించి,అనంతరం స మ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యులతో అ వగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీసు అధికారు లు ప్రజలకు అందుబాటులో ఉండి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చే యాలని ఏసిపి స్పష్టం చేశారు.అలాగే సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తుల సౌకర్యార్థం అధి కారులు,కమిటీ సభ్యులు,స్థానిక ప్రజలు, యువ త సమన్వయం చేసుకొని జాతరను ఘనంగా ని ర్వహించుటకు ఏర్పాటు చేయడం జరుగుతుం ది అన్నారు.వివిధ ప్రాంతాల నుండి భక్తులు లక్షల్లో అమ్మవార్లను దర్శించు కోవడానికి వస్తారు క నుక వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నద ని,కమిటీ సభ్యులు, యువత,స్థానిక ప్రజలు పోలీసులు కలిసి పని చేస్తే జాతరను విజయవంతంగా నిర్వహించుకోగలుగుతామని దీనికి ముఖ్యంగా యువత సహకరించాలని ఏసీపీ తెలియచేసారు.జాతర కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లు, దర్శనం కోసం వచ్చే భక్తుల కు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగాకుండా, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదా రుల మరమ్మత్తు,పార్కింగ్ స్థలాల గుర్తింపు, త్రా గు నీటి ఏర్పాట్లు,స్నానాలు ఘాట్




పరశీలన,అ క్కడ కావాల్సిన ఏర్పాట్లు,విద్యుత్ లైట్స్, సౌక ర్యం,సీసీ కెమెరాలు,వీడియో కెమెరాల ఏర్పా ట్లు, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు,కావాల్సిన వాటిపై చర్చించి, పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐ కె.జగదీష్, జూ లపల్లి ఎస్ ఐ ఎన్.శ్రీధర్,పొత్కపల్లి ఎస్ఐ జి. అశోక్‌రెడ్డి, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ. బి.ఓంకార్ యాద వ్,సుల్తానాబాద్ ఎస్ఐ.బి.వినిత, సర్కిల్ పరిధిలోని జాతర కమిటీ సభ్యులు పాల్గొ న్నారు.

## కంటత్మకూరు అమ్మవార్ల జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

**పరకాల ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్) :**
నడి కూడ మండలం కంటాత్మకూరు గ్రామంలో నీ సమ్మక్క - సారలమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతుంది ఈ నేపథ్యంలో శనివారం పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు , ఎస్సై అశోక్ అమ్మవార్ల జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాతర కమిటీతో పలు విషయాలను చర్చించారు. సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ 21 నుంచి 24 వరకు జరిగే జాతర లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పూజారులు, కమిటీ సభ్యులు, సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు.ఈ మేరకు గులాబీ దళపతి మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్రావు పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలోని తెలంగా ణ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, తెలంగాణ ఏర్పడ్డాక తొలి సీఎంగా తొమ్మిదేళ్లపాటు పాలన చేశారని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బా లాజీ రావు తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు పాల రామారావు,గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూ పల్లి సందీప్ రావు,కాసర్ల అనంతరెడ్డి,ఎంపీ టీ సీలు శీలం శంకర్, పకీర్ యాదవ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్, పురం రమణ,రాజ కొమురయ్య, కొయ్యడ అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- కమాన్‌పూర్ బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో**



**రామగిరి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
తెలంగాణ స్వాతంత్ర యోధుడు బంగారు తెలంగాణ స్వాప్నికుడు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు శనివారం కమాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కమాన్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఎంపీపీ రాచకొండ లక్ష్మీ, బీఆర్ఎస్ పార్టీ కమాన్ పూర్ మండలాధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కమాన్ పూర్ ఎంపిటిసి -1 కోలేటి చంద్రశేఖర్, తాజా మాజీ సర్పంచ్లు నీలం సరిత, తాటికొండ శంకర్, మాజీ ఏ.ఎం.సి. వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాచకొండ రవి, నీలం శ్రీనివాస్, కొట్టే భూమయ్య, గడప కృష్ణమూర్తి, దామెర సంపత్, బొజ్జ సాగర్, నీల రాజయ్య, జంగపల్లి చిన్న శ్రీనివాస్, కమ్మగోని అనిల్, ఐట్ల పవన్ కళ్యాణ్, జంగపల్లి లక్ష్మణ్, ఎలబోయిన రాం మూర్తి, చొప్పరి శ్రీనివాస్, నరిగే శంకర్, మబ్బు హరికృష్ణ, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- రామగిరి మండలం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**

**రామగిరి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
తెలంగాణ స్వాతంత్ర యోధుడు బంగారు తెలంగాణ స్వాప్నికుడు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు టీబీజీకేఎస్ భవన్ నందు శనివారం రామగిరి మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ రామగిరి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి మాజీముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేంకేసి రవీందర్ రైతుబంధు అధ్యక్షులు మ్యాదరవేనకుమార్ యాదవ్ టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు

# ఇసుక లారీలను అడ్డుకున్న ధర్యాపూర్ గ్రామస్తులు

## రోడ్ పై నిల్చిపోయినా వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది



**మంథని ఫిబ్రవరి 17( నినాదం న్యూస్):** ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామస్తులు ఇసుక లారీలను శనివారం అడ్డుకున్నారు .రోడ్ పై నీరు కోట్టక పోవడంతో దుమ్ము ఇండ్లలోకి వస్తుందని తాగే నీరు, వంట సామగ్రీ దుమ్ముతో కప్పేస్తున్నాయని రోడ్ పై ట్రాక్టర్ తో నీరు పట్టించాలని క్వారీ యజామానులను వేడుకున్నా పట్టించుకోడం లేదని వారు అన్నారు. ఇసుక లోడ్ చేయడం వరకే మా బాధ్యత అని నీల్లు కోట్టడం మా పని కాదని తేల్చి చేప్పారని మాజి సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాసు మాజీ ఉప సర్పంచ్ తిత్తుల శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు అరోపించారు . రోడ్డు మూల మలుపుల వద్ద అటుగా వస్తున్న వాహనాలు కనిపించక యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని పలుమార్లు క్వారీ యజమానులకు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోయారు.ముత్తారం ఓడేడ్ క్వారీల నుండి రోజుకు వందల లారీల ఇసుక రవాణ జరుగుతుండగా రోడ్లు పూర్తీగా ద్వసం అయ్యాయని పేర్కోన్నారు . రోడ్లు బాగు చేయరు ఉన్న రోడు పై దుమ్ము లేవకుండా నీల్లు పోయారని ప్రశ్నించారు. మైనింగ్ అధికారులు సైతం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని కాల్ చేసినా స్పందిండం లేదని వాపోయారు. అధికారులు స్పందించి రోడు పై నీల్లు పట్టించాలని కోరారు. రోడ్ పై వాహనాలు నిలిచి పోవడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎస్ఐ మధుసుదన్ రావు అద్వర్యంలో పోలిసులు కల్పించుకోని లారీలను పంపించాలని గ్రామస్తులకు చూచించినప్పట్టికి రోడ్ పై నీల్లు పోస్తెనే పంపిస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**సిర్పూర్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్నగర్ పట్టణం ఎల్లగౌడ్ తోటలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం కేసీఆర్ జన్మదిన సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ..తెలంగాణ ఉధ్యమ కెరటం, బంగారు తెలంగాణ స్థాపికుడు, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, వారు ఆయురారోగ్యాలతో కలకలం వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# నూతన అధికారులకు ఘన సన్మానం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తాండూరు మండలానికి బదిలీపై వచ్చిన తాహసిల్దార్,మండల పరిషత్ అధికారు లను శనివారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఇటీవల బదిలీపై వచ్చిన తాండూర్ తాహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ ను,బదిలీపై వెళ్లిన మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్,నూతన ఎంపిడిఓ శ్రీనివాసు లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వివి ఆర్ కె డి ప్రసాద్,సూపరింటెండెంట్ వేణు గోపాల్,సేవా సంస్థ సభ్యులు పొట్లపల్లి రాజ్ కిరణ్,ఏముర్ల ప్రవీణ్,కాసంభాస్కర్,మైలారపు మధుసూదన్,శ్రీనివాస్,ప్రసాద్, సత్యనారాయణ, కుమార్, శ్రీకాంత్, ఆకాష్,సాత్విక్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## జాతర రద్దీ దృష్ట్యా

# ప్రత్యేక రైలు ఏర్పాటు!

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)**
మేడారం సమ్మక్క -సారక్క జాతర ఈనెల 21 నుండి 24 వరకు నాలుగు రోజులపాటు ప్రత్యేక రైలును నడపనున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. దానికి సంబంధించిన ఉత్తర్వులను శుక్రవారం రోజున విడుదల చేశారు. కాగజ్నగర్ నుండి ఉదయం ఐదున్నర గంటలకు బయలుదేరి 10 గంటలకు వరంగల్ చేరుకుంటుంది. తిరిగి వరంగల్ నుండి 12 గంటలకు ప్రారంభమై , కగజనగర్కు సాయంత్రం నాలుగు గంటల వరకు చేరుకుంటుంది. మేడారం వే ల్లే ఈ ప్రాంత భక్తులకు ఈ రైలు ఎంతో ఉపయోగ ఉంటుందని అధికారులు తెలిపారు.

# మాజీ నేరస్థులు ఆరుగురి బైండోవర్



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
రామగుండం సిపి ఆదేశాల మేరకు తాండూర్ సర్కిల్ పరిధిలోని కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మే దర్వాజల తిరుపతి,పడాల డొన్న గౌడ్,టకేరా సంతోష్,బోరిగామ వెంకటేష్,కొండగొర్ల వెంకటి,కొండగొర్ల రాజన్న అనే ఆరుగురు వ్యక్తులను శనివారం కన్నెపల్లి తాహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతు అమాయకపు రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని,అంతేకాకుండా పిడిఎఫ్ నమోదుచేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుండమ్మ మినీ ట్యాంక్ బండ్ పై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ జన్మదిన వేడుకలను అర్ధరాత్రి ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ లాంగ్ లివ్ కేసిఆర్ జిందాబాద్ అంటూ స్లొగన్స్ చేస్తూ కేక్ కట్ చేసి బాణసంచా కాలుస్తూ జన్మదిన వేడుకలను నిర్వహిం చారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ సమాజం కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తుందని ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ %దీ=మా% నాయకులు వెన్నం రవీందర్ కాశిపాక వాసు, పల్లె మధు, కోట సమ్మయ్య గౌడ్, బొడ్డుపల్లి రామ్మూర్తి,, ప్రేమ్ కుమార్, బైరం నటరాజ్, మెహబూబ్, నరేష్ మా ప్రియా సోదరుడు ఈ అద్భుత కార్యక్రమాన్ని చిత్రీకరించి పాట రూపంలో మీ ముందుకు తీసుకొచ్చిన ఖాదర్ గారు పాల్గొన్నారు.లి

# చేతి బోరు మరమ్మత్తు



**రామగిరి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
రామగిరి మండలం బేగంపేటలోని పల్లెమీద గల చేతి బోరు చెడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా శనివారం మరమ్మత్తు చేయించి ప్రజలకు వినియోగంలోకి తెచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అల్లి రాంమోహన్, రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శివ, గోవిందుల రాజీరు, నయీమొద్దీన్, సుద్దాల లింగయ్య, బక్కమల్లు, కుమార్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# ఎసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎసిపి గా ఎ రవికుమార్ రెండు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా టిపిసిసి ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్ శనివారం ఎసిపి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ సమన్యాయం అందించడానికి అన్నివర్గాల ప్రజలు,నాయకులు,అధికారులు సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు రాము నాయక్,మాటూరి మధు,నీలీ కృష్ణ,నాయకులు ఎండి హనీఫ్,సూరం బానేష్,బండి లక్ష్మణ్,ఆరకొండ మొండి,తారాచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలు




**కరీంనగర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రజలు ఆకలితో అలమటించ కూడదని...ఇబ్బందులు పడుతూ ప్రజలు జీవించకూడదనే గొప్ప ఆశయంతో సాధించిన తెలంగాణ రాష్ట్రం లో 10 సంవత్సరాల పాటు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసి.. మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్టాన్ని ముందుకు నడిపిన మహానీయులని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరంలో శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రధాత, జాతిపిత బాపు కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాపు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆనందోత్సవాల మద్య కేక్ కటింగ్, అన్నదానాలు, మొక్కల పంపిణీ లాంటి పలు సామాజీక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించి.సంబరాలు చేస్కున్నారు. మొదటగా నగరం లోని తెలంగాణ చౌక్ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యం లో జరిగిన 70 కేజీల భారీ కేక్ కటింగ్ లో ముఖ్య అతిథిగా నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు జీ. వి రామకృష్ణ రావు పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేశారు. అనంతరం పలువురికి మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ఆద్వర్యంలో నగరపాలక సంస్థ సమీపంలో గల కళాభారతి, జిల్లా గ్రంథాలయం, సివిల్ హాస్పిటల్ వద్ద 3 చోట్ల కేసీఆర్ జన్మదిన సందర్భంగా మొత్తం 1200 మందికి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ ద్వారా 3 చోట్ల ప్రతి రోజు నిర్వహించే భోజన కార్యక్రమానికి మేయర్ యాదగిరి సునీల్ రావు తన సొంతంగా లబ్ధిధారులు ఇచ్చే 5 రూపాలతో పాటు నగరపాలక సంస్థ చెల్లించే 23 రూపాయలను మొత్తం 1200 మంది పేద ప్రజలు తినే భోజనానికి మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా మేయర్ స్వయంగా 35300 రూపాయలు హరే రామ హరే కృష్ణ ఏజెన్సికి చెల్లించి పేదలకు అన్నదానం చేశారు. కళాభారతి వద్ద పార్టీ అద్యక్షులు జి. వీ రామకృష్ణ, నగర అధ్యక్షులు హరిశంకర్, పార్టీ శ్రేణుల తో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు పేదలకు అన్నదాన వితరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మేయర్ యాదగిరి సునీల్ రావు ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాగంగా సివిల్ హాస్పిటల్ వద్ద కార్పోరేటర్ సరిల్ల ప్రసాద్, జిల్లా గంథ్రాలయం వద్ద వాల రమణారావు, గందె మాధవి మహేష్, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్ పలువురు కార్పోరేటర్లు పేద ప్రజలకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,మా నాయకులు, రాష్ట్ర ప్రజల జాతిపిత మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం సాధించి 10 సంవత్సరాల పాటు ప్రజలకు ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. పేద ప్రజల ఆకలి తీర్చడం కేసీఆర్ ఆశయం కాబట్టి వారి ఆశయాలకు అనుగుణంగా ఆయన జన్మదిన సందర్భంగా నగరంలో 1200 మందికి అన్నదానం చేశామన్నారు. 70 జన్మదిన సందర్భంగా కరీంనగర్ నగరంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అద్యక్షులు జి. వి రామకృష్ణ రావు, నగర అద్యక్షులు చల్ల హరిశంకర్, కార్పోరేటర్లు వాల రమణారావు, ఎదుల్ల రాజశేఖర్, తోట రాములు, గందె మాదవి మహేష్, గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్, సరిల్ల ప్రసాద్, వంగల పవన్, చంద్రమౌళి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం మాజీ మేయర్ రవీంధర్ సింగ్, అనిల్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కర్ర సూరి, మైఖేల్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం



**జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి అన్నారు. శనివారం రాత్రి జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడిపితే కేసు నమోదు చేస్తామని మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయని ఆ ప్రమాదంలో మీతో పాటు మీ కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై బంధువులపై కేసులు నమోదు చేస్తామని ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించిన వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించాల్సిందే అని ఎందులో ఎవరికీ ఎలాంటి మినహాయింపు లేదని ప్రతి ఒక్కరు తమ వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకొని పోలీసులు అడిగినప్పుడు వారికి చూపించి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవి పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

**-అపర భద్రాద్రిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**-ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్**



**ఇల్లందకుంట ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎనలేని కృషి చేసి రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని, తెలంగాణకు ఆయన జాతిపిత అని ఇల్లంతకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ అన్నారు. అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో శనివారం మాజీ కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ పావని వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పావని వెంకటేష్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోటపోతుల అయిలయ్య, తెడ్ల ఓదెలు, దాంసాని కుమార్, కందాల కొమురెల్లి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, పుట్ట రాజు, మొగిలి, మహేందర్, వాసుదేవ రెడ్డి, నవీన్, రణధీర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లు తనిఖీ చేసిన ఎసిపి

**-నకిలీ విత్తనాల విక్రయం,సరఫరాపై ప్రత్యేక నిఘా**



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నెన్నెల,భీమిని పోలీస్ స్టేషన్ లను ఎసిపి ఎ రవికుమార్ శనివారం సందర్శించి పోలీస్ స్టేషన్ లలో పరిసరాలను,5ఎస్ అమలు తీరును పరిశీలించారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్ రికార్డ్ లను,సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ లలో నమోదయిన కేసులు,రికార్డ్ లు,పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని సిఐ,ఎస్ఐ లకు సూచించారు.నకిలీ విత్తనాలు విక్రయించినా,సరఫరా చేసిన పిడి యాక్టులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు.బెల్లంపల్లి సబ్ డివిజన్ లో నకిలీ విత్తనాల సరఫరా,ఉత్పత్తి,ఎవరైన వ్యాపారులు,సంస్థలు,వ్యక్తులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని,చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు తమ గ్రామాలలో జరిగినట్లయితే సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఈ సమావేశంలో తాండూర్ సిఐ శ్రీనివాసరావు,బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలొద్దీన్,ఎస్ఐ లు ప్రశాంత్,శ్యాం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ పద్మావతి దేవికి పట్టు వస్త్రాలు సారె తెచ్చిన పద్మశాలి కుల బంధావులు

**కరీంనగర్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్ ):**
లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం రోజున ఉదయం 10 గంటలకు.గాంధీ రోడ్ లో గల వైశ్య భవన్ దగ్గర నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరం వరకు శోభాయాత్ర చేయడం జరిగింది.మన పద్మశాలి ఆడబిడ్డ పద్మావతి అమ్మవారి కి పుట్టింటి కానుకగా చీరే సారే పట్టు వస్త్రాలు పద్మశాలి కుల బంధువులందరి ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క పద్మశాలి కుల బాంధవులకు హృదయపూర్వక ధన్యవాదాలు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ , ఎస్సీ గంగాధర్,ఆడెపు కమలాకర్, సీనియర్ పాత్రికేయులు కొండా లక్ష్మణ్ జిల్లా అధ్యక్షులు మెతుకు సత్యం , పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీరాములు అన్ని జిల్లా పట్టణ పద్మశాలి అనుబంధ సంఘాల వారికి కుల బాంధవులందరికీ ఆ యొక్క అమ్మవారి స్వామివారి కరుణాకటాక్షాలు అనుగ్రహం మనపై ఉండాలని కోరుకుంటూ పాల్గొన్న భగవత్ బాంధవులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# జమ్మికుంట పట్టణ సీఐకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.

**-శాంతిభద్రతల విషయంలో సహకరిస్తాం**

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి సలీం పాష.**

**జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన వరగంటి రవికి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ నాయకులు. విసన్నపంగా హుజురాబాద్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్ ఎండి సలీం పాషా సిఐ రవిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని అతి పెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని అలాంటి వ్యాపార కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున పోలీస్ శాఖకు సహకరిస్తామని శాంతి భద్రతల విషయంలో కాంగ్రెస్ పార్టీ పోలీసులకు ఏప్పుడు సహకరిస్తూనే ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అరుకాల కార్తీక్ ఉమ్మడి సందీప్ సింగిరెడ్డి రంజిత్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జమ్మికుంట టౌన్ అధ్యక్షులు బి వంశీకృష్ణ ఇర్ఫాన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్ ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి, ప్రత్యేక తెలంగాణ రూపు శిల్పి బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ పుట్టినరోజు సందర్భంగా చౌటుప్పల్‌లోని బీఆర్ఎస్ పార్టీ మండల- మున్సిపాలిటీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,యాట యోగానందం, మెట్టు మహేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిలు ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాస్ పేట కృష్ణ,సహాయ కార్యదర్శి దొడ్డి మల్లేష్, సోమిరెడ్డి జనార్దన్ రెడ్డి కౌన్సిలర్లు ఎండి బాబాషరీఫ్, బొడిగే బాలకృష్ణ,తాడూరి పరమేష్,సీనియర్ నాయకులు సుర్వి మల్లేశం గౌడ్,దొడ్డి శ్రీశైలం కానుగు శేఖర్ గంగాదేవి రమేష్ బాబుశివ పాల్గొన్నారు.



# మానకొండూర్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** శనివారం రోజున మానకొండూర్ మండల కేంద్రం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు జెడ్ పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణ రావు రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజ్ హజరై, కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొని పండ్లు,స్వీట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణ రావు మాట్లాడుతూ, కేసిఆర్ కారణజన్ముడు అని అయన పది సంవత్సరాల కాలంలో తెలంగాణను ఒక రోడు మాడల్ గా తీర్చి దిద్దారని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షికించరు మళ్ళీ కేసిఆర్ తెలంగాణ లో అధికారం లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ లు, ఏంపిటిసి లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

**జగిత్యాల, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ డైరీ ని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ మేరకు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో డైరీ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీవోలు నరసింహ మూర్తి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## సిటిజన్ గుర్తింపు కార్డులు పంపిణీ



**చౌటుప్పల్ ఫిబ్రవరి 17( నినాదం న్యూస్):** తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్క) చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయనైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశం, కోశాధికారి డి. నర్సింగరావు, మండల శాఖ అధ్యక్షులు కానుగుల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి గోశిక లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి, డాకోజీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్డు ద్వారా రైల్వే, విమానము నందు, దేవాలయం నందు రాయితీ పొందవచ్చునని తెలిపినారు.

## అఖండ హరేరామ నామ సంకీర్తనని జయప్రదం చేయండి

**మునగాల,ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో అత్యంత ప్రాచీనమైన శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయ 64వ వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 21 బుధవారం నుండి ఫిబ్రవరి 24 శనివారం వరకు 72 గంటల పాటు ధారావాహికంగా అఖండ హరే రామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ తూముల వీరస్వామి శనివారం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తారీకు మంగళవారం సాయంత్రం 3 గంటలకు మునగాల పురవీధుల నుండి ఆంజనేయ స్వామి వారి శోభయాత్ర, 21 తారీకు బుధవారం ఉదయం శ్రీ హనుమాన్ భక్త సమాజం, శివ భక్త సమాజం మునగాల వారిచే నగర సంకీర్తనము, దేవాలయ చైర్మన్ తూముల వీరస్వామి విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా శ్రీ హనుమాన్ పతాకావిష్కరణ, మండల కేంద్రానికి చెందిన ప్రముఖ విద్యావేత్త అర్వపల్లి శంకర్ దంపతులచే అఖండ దీపారాధన, హరే రామ సంకీర్తన, ప్రతిరోజు ఉదయం ఆకుపత్రి, అష్టోత్తర పూజలు, మధ్యాహ్నం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న కీర్తిశేషులు వల్లోజు రామలింగం సుగ్రీవమ్మ మరియు కూతురు అల్లుడు, కీర్తిశేషులు పెనుగొండ విశ్వనాథం జ్ఞాపకార్థం భార్య సీతారత్నం మరియు అల్లుళ్ళు కూతుర్ల తో పాటు కార్యక్రమ నిర్వహణకు సహకరించిన దాతలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





## భక్తులకు ఇబ్బందులు కలగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలి

**కరీంనగర్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్ )**
కరీంనగర్ రేకుర్తి లో జరగనున్న సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను, పరిశీలించిన కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ పురుమల్ల శ్రీనివాస్ ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, సమ్మక్క సారమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. చాలా మంది భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి ఘన సన్మానం



**మల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** మల్లాపూర్ నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పబ్బ కిరణ్ కుమార్ గౌడ్ ని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోతు శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బాల్సని ప్రణయ్ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాగార్జున్ రెడ్డి, యువజన నాయకులు మైస రఘు, రాజు గౌడ్, వంశీ, శ్రీను, శేఖర్, శ్రీకాంత్, బాలాజీ, అమృత్ రాజ్, రాజేందర్, నిఖిల్ నాయక్, కనుక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది యువతి ఆత్మహత్య



**మల్లాపూర్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** జీవితంపై విరక్తి చెంది యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్లాపూర్ మండలం రాఘవపెట్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాఘవపేట్ గ్రామానికి చెందిన ఆలకుంట పూజ (18 సం) తండ్రి నడిపి రాజం గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణా లతో యువతి బాధపడుతుందని, చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేకపోవడంతో ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం 11గం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయినదని మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాక్సింగ్ సబ్ జూనియర్స్ సెలక్షన్స్

**కరీంనగర్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తేదీ ఆదివారం రోజున ఉదయం 09గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సెలక్షన్లో ప్రతిభ చూపిన వారు తేదీ 21,22 రోజులలో సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే ఇన్స్టిట్యూట్ లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారు. 2010జనవరి నుంచి 2011డిసెంబర్ 31 లోపు జన్మించిన బాల బాలికలు ఇందులో పాల్గొనడానికి అర్హులు .వారి వెంట మున్సిపాలిటీ ఒరిజినల్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ ,ఆధార్ కార్డు ,రెండు ఫోటోలు మర%శ్రీ%7 ఎంట్రీ ఫీజు 200- తీసుకొని రాగలరని మరియు ఇతర సమాచారం కోసం ఈ నెంబర్ కు 9100668474 సంప్రదించి రాగలరని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనారాయణ ,కొత్తకొండ సంపత్ కుమార్ తెలిపారు.



## ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ లింగోటం బిఆర్ఎస్ నాయకులు

**చౌటుప్పల్ ఫిబ్రవరి 17( నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామానికి చెందిన సంగిశెట్టి కిష్టయ్య గత వారం రోజుల క్రితం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఎస్.లింగోటం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 36000 రూపాయలు ఆర్థిక సహాయం 2 క్వింటాలు బియ్యం అందజేసి మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,ఆకుల సునీత శ్రీకాంత్,ఢిల్లీ మాధవరెడ్డి,తూర్పుంటి యాదయ్య,బొడిగె ఆనంద్ గౌడ్,బాతరాజు యాదగిరి,బాతరాజు లింగస్వామి,ఢిల్లీ వెంకట్ రెడ్డి,లగ్గొని శివశంకర్ మైలారం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మునగాల మండలంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**మునగాల,ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ మేరకు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుణ్ణి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొగరు రమేష్, కోల ఉపేందర్, గన్న నరసింహారావు, కొంపల్లి వీరబాబు, తోగరు సీతారాములు, కుప్పిరెడ్డి నవీన్ రెడ్డి, నల్లపాటి నాగరాజు, లాక్య నాయక్, ఎల్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై



**చింతపల్లి ,ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** మండలంలోని పి కె. మల్లెపల్లిలో ఈనెల 21 నుంచి 23 వరకు జరగనున్న శ్రీ హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాల సందర్భంగా దర్గా పరిసరాలను స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ,అన్ని సదుపాయాలు కల్పించాలని దర్గా కమిటి సభ్యులు ఎండి.సయ్యద్ పాషా ను కోరారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలని ఆయన అన్నారు.

# కళ్ళకుగంతలు కట్టుకొని వికలాంగుల వినూత్న నిరసన



**మునగాల,ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయినా 3 రాజ్యసభ స్థానాల్లో 76 ఏళ్ల నుంచి రాజ్యాధికారానికి దూరమైన వికలాంగులకు అవకాశం కల్పించని కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీల భరతం పడతామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. శనివారం మునగాల మండల పరిధిలోని కలకోవలో సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గిద్దె రాజేష్ సంఘం నాయకులతో కలిసి కళ్ళకు నల్లగంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ కు రెండు భారత రాష్ట్ర సమితి పార్టీకి ఒక రాజ్యసభ స్థానం దక్కే అవకాశం ఉండడంతో ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజానికి రెండు పార్టీలు అవకాశం కల్పించాలని తాము విజ్ఞప్తి చేశామని తమ విజ్ఞప్తినీ రెండు పార్టీల నాయకులు విస్మరించి మరోమారూ సకలాంగులకే రాజ్యసభ స్థానాలు కేటాయించేలా అభ్యర్థులను కేటాయించడం దురదృష్టకరమని కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు వికలాంగుల సమాజంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్టీలు ప్రకటించడం సకలాంగుల అభ్యర్థులను మార్చి వికలాంగులకు అవకాశం కల్పించాలని, అధికారంలోకి వస్తే 6000 పింఛన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతోపాటు రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి,సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోగుల శేఖర్, నాయకులు నాగవెల్లి కరుణాకర్, కొండ సైదులు, కుర్రి నాగయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**చింతపల్లి ,ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** కొండమల్లేపల్లి మండలం గౌరికుంట తండాలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పెద్ద పూజ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,మాజి సర్పంచ్ రమావత్ రాజేశ్వరిదిప్లా నాయక్,రమావత్ తులీసిరాం, బొడ్డుపల్లీ కృష్ణ, శివ,తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ రిజిస్ట్రేషన్‌ను అడ్డుకోవాలి...

**కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):** తనది కాని భూమిని అక్రమంగా దొంగ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చూస్తున్నా తమ్మర బండ పాలెం గ్రామానికి చెందిన కనగాల కొండలరావు (తండ్రి వెంకటేశ్వర్లు ) పై కఠిన చర్యలు తీసుకోవాలని అదే గ్రామ రెండవ వార్డ్ ఎస్సీ కాలనీ కి చెందిన దళితులు శనివారం ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... గత 40 సంవత్సరాల క్రితం తమ్మర బండ పాలెం గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ లో 446/ అ 3 లో కనగాల నరసింహయ్య నాలుగు ఎకరాల 30 గుంటల భూమిని భూసేకరణ పద్ధతిలో ప్రభుత్వం వారు సేకరించి కొంత భాగంలో నివాస గృహములో నిర్మించి బలహీన వర్గాల వారికి ఇచ్చి మిగతా సుమారు 2 ఎకరాల భూమి ఆబాదిగా మిగిలి అట్టి భూమిని నిత్యవసర కోసం వాడుకుంటున్నామని తెలిపారు. అలాగే 446/ఏ 2 కనగాల వెంకటేశ్వర్లు (తండ్రి కొండయ్యకి )ఎటువంటి సంబంధం లేదు.ఎటువంటి సంబంధం లేకుండానే ఆక్రమించుకోవాలని దొంగ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చూస్తున్న కనగాల కొండరావు పైన తక్షణమే తగు చర్యలు తీసుకొని బడుగు బలహీన వర్గాలకు ఇచ్చినటువంటి ప్రభుత్వ భూమిని కాపాడాలని, కోరారు.



**భూమి మొత్తం అమ్మలేదు...**

446/ఏ2 లో మొత్తం 4 ఎకరాల 30 గుంటల భూమి ఉండగా 3.6 గుంటలు మాత్రమే విక్రయించామని తెలిపారు. మిగిలిన 1ఎకరం24 గుంటల భూమి తమకే పట్టా ఉందని వారసులు కనగాల కొండయ్య, పూర్ణచంద్రరావులు తెలిపారు. భూమికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. తమ బంధువు ఒకరు 12 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆ భూమికొరకు తమపై కావాలనే ఇతరులతో ఆరోపణలు చేయిస్తున్నారని వారు. తెలిపారు.



# ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

● జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరి చందన దాసరి

**నల్గొండ బ్యూరో,ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్ )**
రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి లో ఉన్న గోదాములో ఏర్పాటు చేయనున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు.శనివారం ఆమె జిల్లా ఎస్పీ చందన దీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులతో కలిసి అని శెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేసే కౌంటింగ్ కేంద్రంలో 7 నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే .ఇందులో భాగంగా స్ట్రాంగ్ రూములను సైతం ఈ కేంద్రంలోనే ఏర్పాటు చేయనున్నారు. ఇదివరకే 6 స్ట్రాంగ్ రూములు ఉండగా మరో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ నాయక్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డి ఈ నాగయ్య, ట్రాన్స్కో అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## పోలీసు ఉద్యోగాలు పొందిన వారిని అభినందించిన గుత్తా అమిత్ రెడ్డి



**నల్గొండ బ్యూరో ఫిబ్రవరి 17( నినాదం న్యూస్ )**
గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా నిర్వహించిన ఉచిత కోచింగ్ పొంది ,పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన వారికి శనివారం గుత్తా వెంకట్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మెమెంటో ,శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమములో కోచింగ్ ఫాకల్టీ శ్రీనివాస్ బి.ఆర్.ఎస్ నాయకులు, అయితగాని స్వామి గౌడ్,హరికృష్ణ ,గోపాల్ రెడ్డి ,సంజీవ,ఎర్రమదా వెంకట్ రెడ్డి వివిధ హొదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## వాడపల్లి సరిహద్దు చెక్ పోస్టును పరిశీలించిన డిఎస్పీ




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17: (నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు శనివారం దామారాచర్ల మండలం వాడపల్లిలోని ఎపి తెలంగాణ సరిహద్దు సమీకృత చెక్ పోస్టును తనిఖీ చేశారు.అక్రమ మద్యం,గంజాయి రవాణా నిఘా ఉంచాలని ఆయన అధికారులను ఆదేశించారు.వాడపల్లి పోలీసు స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. కేసులు పెండింగ్ లేకుండా చూడాలని కోరారు.అనంతరం వీర్లపాలం యాదాద్రి థెర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.ఆయన వెంట రూరల్ సిఐ వీరబాబు, ఎస్ ఐ ఇ. రవికుమార్ తదితరులున్నారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17, ( నినాదం న్యూస్ )**
దామరచర్ల మండలంలోని వీర్లాపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుపై ఈ నెల 20వ తేదీన రెండోసారి నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్పీ చందన దీప్తి పరిశీలించారు. సుమారు 36 వేల కోట్ల రూపాయలతో నిర్మించనున్న యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టుపై కేంద్ర పర్యావరణ, హరిత ట్రిబ్యునల్ కొన్ని అభ్యంతరాలను లేవనెత్తి పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వాలంటే మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ ను నిర్వహించాలంటూ పేర్కొన్న నేపథ్యంలో ఈనెల 20వ తారీకున ప్రజాభిప్రాయ సేకరణ కోసం జెన్కో అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ధర్మల్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం విలువైన తమ భూములను కోల్పోయిన రైతులు కొందరు తమకు పరిహారం అందలేదంటూ, అనర్హులకు పరిహార అందజేశారంటూ గత కొన్ని ఏళ్లుగా అనేక ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పూర్తిస్థాయి పరిహారం అందజేయాలంటూ ఆర్డిఓ కార్యాలయం చుట్టూ ఇంకా రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 20న జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో తమ సమస్యలను, డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకు పోతామంటూ తాళ్ల వీరప్పగూడెం, వీర్లపాలెం, నరసాపురం, పుట్టలగడ్డ, శాంతినగర్ తదితర గ్రామాల ప్రజలు కొందరు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సజావుగా సాగేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టేలా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ చందనా దీప్తి ప్రజాభిప్రాయ సేకరణలో పోలీసులు నిర్వహించాల్సిన విధివిధానాలపై అధికారులకు తగు సూచన చేసినట్లు సమాచారం. బారికేడ్ల ఏర్పాటు, ఎంతమంది సిబ్బందిని కేటాయించాలనే విషయాలతోపాటు, ఘర్షణలకు పాల్పడే వారిపై ముందస్తు చర్యలకు సిబ్బందిని ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, వై టి పి ఎస్ డిఎస్పి రవీందర్,సి ఐ కరుణాకర్,రూరల్ సీఐ వీరబాబు, ఎస్ టి ఎఫ్ అధికారులు, జెన్కో ఎస్ ఈ సమ్మయ్య, బుచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ రోగుల వివరాలు వైద్యారోగ్య శాఖకు ఇవ్వాలి

● డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొండల్ రావు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17( నినాదం న్యూస్ )**
నల్గొండ జిల్లా వ్యాప్తంగా 670 ప్రైవేట్ ఆస్పత్రిలలోని వైద్య సిబ్బందికి ఆయా ఆసుపత్రులలో వచ్చే రోగుల వివరాలను ఆన్ లైన్ లో జిల్లా వైద్యరోగ్య శాఖ కార్యాలయానికి సమాచారం అందించేలా వారికి అవగాహన శిబిరం నిర్వహించినట్లు నల్గొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ కొండలరావు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని వైద్యారోగ్య శాఖ డివిజన్ కార్యాలయంలో మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో కొండల్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీలు, టీకా వివరాలు డెంగ్యూ, టీబి, తదితర వ్యాధుల చికిత్స కోసం వచ్చే వారి వివరాలను తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి సమర్పించాలన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో శనివారం ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందని, మిర్యాలగూడ డివిజన్ స్థాయి ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 3న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుండి 5సంవత్సరాల లోపు 1.59లక్షల పిల్లలకు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. అదేవిధంగా ఈ నెల 25పాఠశాలలో 1.5లక్షల నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణి చేయనున్నట్టు ఆయన తెలిపారు. అనిమియా కార్యక్రమం కింద 4200 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీలలో పిల్లలకు పరీక్షలు నిర్వహించి వైద్యమందిస్తున్నామని ఆయన అన్నారు.మిర్యాలగూడ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగిన సంఘటనపై విచారణ చేశామని నివేదిక ఉన్నతాధికారులకు అందజేయున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు సంవత్సరానికి రెండుసార్లు వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేస రవి పాల్గొన్నారు.

# పరకాలలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**పరకాల ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్) :** తెలంగాణ పోరాట యోధుడు, తెలంగాణ రథసారధి, ఉద్యమ నాయకుడు, స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ జాతిపిత, తెలంగాణ బాపు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు . కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 వ పుట్టినరోజును పురస్కరించుకొని పరకాల పట్టణ కేంద్రంలో శనివారం కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా సేవ చేయాలని పలు వార్డులలోని ఆలయాలలో, చర్చి, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణ కమిటీ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, వార్డు కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల భాద్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు





## నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు...

**పరకాల ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్) :** పరకాల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన పెద్ది ఆంజనేయులు, శనివారం మండలంలోని పలు గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. మండలంలోని కామారెడ్డి పల్లి. అలియాబాద్. పోచారం. వెల్లంపల్లి. మలక పేట. హై బోత్ పల్లి, వెంకటాపురం. గ్రామాల్లో నర్సరీలను ఎంపీడీవో ఆంజనేయులు సందర్శించి కవర్లలో మట్టి, ఎరువులు నింపడం బ్యాగులల్లో విత్తనాలు వేయడం తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాలలో నర్సరీలలో మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు తగు సూచించారు. పలు నర్సరీల్లో సీడింగ్ విధానం పూర్తి అయ్యేలా పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీఓ భాస్కర్. ఏపీవో ఇందిర ఈసీ రజినీకాంత్. గ్రామాల పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్ సుమలత. ఫీల్డ్ అసిస్టెంట్ లు వన సేవకులు తదితరులు పాల్గొన్నారు. .

## తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలి

● హెచ్ఎం కోట కనకయ్య



**కేసముద్రం,ఫిబ్రవరి 17, (నినాదం న్యూస్):** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి, లక్ష్యాన్ని సాధించి, తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని తాళ్లపూస పల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. శనివారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం. కోట కనకయ్య మాట్లాడుతూ... విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం. కనకయ్య అభినందించారు. కార్యక్రమంలో డీఈవో గా బి. అభినయ్, ఎంఈఓ గా కె. డేవిడ్ రాజ్, హెచ్ఎం గా జె. కళ్యాణ్ రామ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకు సన్మానం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో అడ్డూరి బాబు మర్యాదపూర్వకంగా



కలిసి శాలువా తో సత్కరించిన పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాటారం మండలం లో ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించి వారి మన్నానాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాటారం మండలం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి మండలం ప్రధాన కార్యదర్శి చీమల రాజు కాటారం టౌన్ ప్రసిడెంట్ పసుల మొగిలి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# విజయవంతమైన వడుప్స టెన్త్ ఒరియెంటెషన్ ప్రోగ్రామ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి**
**ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)**




గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లో వరంగల్ 40 వ డివిజన్ కరిమబాద్ లోని ఉర్సు గుట్ట వద్ద గల నాని ఏసీ గార్డెన్ లో వడుప్స వరంగల్ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో వరుస పాఠశాలలు ఎస్, ఎస్సి, విద్యార్థులకు స్టేట్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఓరియెంటెషన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగినది. ఈ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ వరంగల్ జిల్లా అశ్విని తానాజీ వాకాడే ఐఏఎస్, వరంగల్ జిల్లా ఎం ఈ ఓ కె విజయ్ కుమార్ హాజరై వడుప్స జిల్లా ప్రతినిధులతో కలిసి సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఓరియంటేషన్ ప్రోగ్రాం ప్రారంభించడం జరిగినది. వరంగల్ జిల్లా అధ్యక్షులు అంకటి వీరస్వామి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ తన పాఠశాల విద్యార్థి అనుభవాలను గుర్తు చేసుకుంటూ తను పదిలో చదివినప్పటి కొన్ని మేలకువలు గురించి పిల్లలకు వివరించడం జరిగినది. ఇలాంటి కార్యక్రమాలు నేను మొదటిసారిగా చూస్తున్నానని, ఎస్, ఎస్సి విద్యార్థిని, విద్యార్థులకు 10 బై 10 సాధించడానికి మీకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి ఓరియెంటెషన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా కమిటీ మొత్తాన్ని హృదయపూర్వకంగా అభినందించి పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేసినారు. వరంగల్ ఎంఈఓ కె విజయకుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆడెపు శ్యామ్, వరంగల్ జిల్లా డీఈవో బి వాసంతి మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులు వార్షిక పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించుటకు వడుప్స జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన ఓరియెంటేషన్ ప్రోగ్రాముని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకొని మన రాష్ట్రంలో వరంగల్ జిల్లా ఎస్ఎస్సి వార్షిక ఫలితాలలో ప్రథమ స్థానాన్ని పొందాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదివి 10 పై పది సాధించాలని అలాగే ముఖ్య అతిథులను శాలువాలు, షీల్డ్స్ తో సన్మానించడం జరిగినది. విద్యార్థులు టెన్త్ వార్షిక పరీక్షలలో పది కి పది సాధించడానికి పట్టుదల, కృషి తో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఫ్రీగా ప్రశాంతతతో చదువుపై శ్రద్ధ పెట్టి, మీ పేరెంట్స్ అభిలాష మేరకు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, మన జిల్లా ఉత్తమ ఫలితాలలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవాలని పిలుపునిచ్చారు. ఈ ఓరియెంటేషన్ ప్రోగ్రాంలో వరంగల్ జిల్లా అన్నీ మండలాల నుంచి సుమారు 70 పాఠశాలలు దాదాపు 1500 మంది ఎస్, ఎస్సి విద్యార్థులు హాజరైనారు. ఉదయం సెషన్లో మూడు సబ్జెక్టులో స్టేట్ పర్సన్స్ తో, మధ్యాహ్నం నాలుగు సబ్జెక్టులు రిసోర్స్ పర్సన్తో విద్యార్థులకు పరీక్షల్లో ఎంతగానో ఉపయోగపడే టిప్స్ బోధించడం జరిగినది. పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్స్, పెన్స్, లక్కీ డిప్ విజేతలకు కమిటీ ద్వారా బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వడుప్స వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళ రవి, కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా ముఖ్య సలహాదారులు యన్ వెంకటేశ్వర్ రావు, సలహాదారులు కొడం శ్రీధర్, పొన్నోజు చక్రపాణి, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎ సతీష్ కుమార్, జిల్లా అకాడమిక్ కన్వీనర్ మడిపెల్లి రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆడెపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు యన్ కిరణ్ కుమార్, ఖిలా వరంగల్ జోన్ అధ్యక్షులు ముక్కెర రవీందర్, ప్రధాన కార్యదర్శి దాసి సతీష్ మూర్తి, వరంగల్ జోన్ కోశాధికారి కూరపాటి మోహన్, ఉపాధ్యక్షులు కూచన క్రాంతికుమార్, కన్వీనర్లు రంగు మాధవి, కూచన కవిత, జిల్లా నాయకులు సంగ వెంకట్రాజం, కోడిమల రవి, ముల్క శరత్ బాబు, నందాల చందర్ బాబు, గోవిందరాజులు, యుగేందర్ రాజు, యాద విద్యాసాగర్, ఇనాయత్, ఖలీల్, సమీర్, రామ భాస్కర్, సుగుణాకర్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన చేయడం బీసీ కులాలకు ఎంతో మేలు

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు

● కేసముద్రం మండలం పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు



**కేసముద్రం ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)**

బీసీ కులగననకు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని జ్యోతి రావు పులే విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేసిన మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు చిన్నచూపు చూసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన 70 రోజుల్లోనే బీసీలకు పెద్దపీట వేస్తూ బీసీ కుల గణన చేయాలని ఆమోదించడం అసెంబ్లీలో చాలా సంతోషకరమైన విషయం అని ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదములు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, మాజీ జెడ్పిటిసి కదిరే సురేందర్, యూత్ కాంగ్రెస్ నియోజవర్గం ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ రఫి ఖాన్, చిదరాల వసంతరావు, వోలం రమేష్, మాసాడి శ్రీనివాస్, తరాల సుధాకర్, ఎండి నవాజ్ అహ్మద్, చిట్ల సంపత్, బొడ విక్కి, నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకటరెడ్డి, కొండ సురేష్, కమల్, ఎండీ సమీర్, యశ్వంత్ గౌడ్, బన్నిశెట్టి వెంకటేష్, పబ్బతి సారంగం, పందిరి రాజు, ఎండీ నురి, యుగెందర్, దితరులు పాల్గొన్నారు..